క్లుప్తంగా...

అంగన్‌వాడీల నిరసన ర్యాలీ



నార్సింగిలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

మణికొండ: అంగన్‌వాడీలు తమ డిమాండ్ల సాధనలో భాగంగా ప్రతి రోజూ వినూత్నంగా నిరసనలు తెలుపుతున్నారు. తమకు ఉద్యోగభద్రత కల్పించాలని, పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యాలు కల్పించాలని, కనీస వేతనం రూ. 18వేలు ఇవ్వాలని, అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలను నిర్మించాలని నినాదాలు చేస్తూ మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ కేంద్రంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో మండల అంగన్‌వాడీ టీచర్ల సంఘం అధ్యక్షురాలు సుధారాణి, సీఐటీయూ మండల కన్వీనర్ ప్రవీణ్‌కుమార్, నాయకులు రాణి, శోభ, వినోద, సుజాతలతో పాటు అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్లు పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి చేయూత



విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేస్తున్న కాకతీయ బిల్డర్స్

మణికొండ: ఉన్నత చదువులు చదివేందుకు ఇబ్బంది పడుతున్న ఓ విద్యార్థినికి స్థానిక బిల్డర్లు చేయూతనందించారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని శివపురి కాలనీకి చెందిన ఇందు ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతోంది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కావటంతో ఫీజు చెల్లించేందుకు ఇబ్బంది పడుతున్నట్లు మాజీ సర్పంచ్ యాలాల నరేష్ ద్వారా తెలుసుకున్న కాకతీయ బిల్డర్స్ నిర్వాహకులు మంగళవారం సదరు విద్యార్థినికి రూ.55వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బిల్డర్లు కమ్మ బ్రహ్మాజీ, జాస్తి సతీష్‌కుమార్, తుమ్మల శివనాగేశ్వర్‌రావు, మంచిరేవుల రాఘవరెడ్డి, గోగినేని శ్రీనివాస్ చౌదరి పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీరే ధ్యేయం

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి/రాయదుర్గం: మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం మిషన్ భగీరథ అని ప్రభుత్వవిప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. గచ్చిబౌలి డివిజన్‌లోని నల్లగండ్లలోని అవంతిక హోమ్స్, గోపన్‌పల్లితండాలో జలమండలి ఆధ్వర్యంలో రూ.60 లక్షల వ్యయంతో చేపట్టే మంచినీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, జలమండలి అధికారులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీటి సరఫరా ప్రభుత్వ లక్ష్యమన్నారు. గచ్చిబౌలి డివిజన్‌లోని నల్లగండ్ల అవంతిక హోమ్స్, గోపన్‌పల్లితండాలో ఎన్నో ఏళ్ళుగా తీరని సమస్యగా ఉన్న మంచినీటి సమస్య పరిష్కారమైందన్నారు. నెలకు 20వేల లీటర్ల ఉచిత మంచినీటి పథకంపై ప్రతిఒక్కరికీ విస్తృతంగా అవగాహన కలిపించాలన్నారు.నియోజకవర్గంలో కొత్తగా 18 రిజర్వాయర్లు నిర్మించామన్నారు. ప్రజల దాహార్తిని తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని, నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో మంచినీటిని అందిస్తామన్నారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ అభిషేక్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ వార్డు, ఏరియా కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌కు విశేష స్పందన

గోల్కొండ: ప్రజా దర్బార్‌కు విశేష స్పందన వస్తోందని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. మంగళవారం మిరాజ్ కాలనీలోని తన కార్యాలయంలో ఆయన ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఇంటింటికీ మజ్లిస్ కార్యక్రమంలో తాను ప్రతి బస్తీలో పర్యటిస్తున్నానని అయితే వివిధ కారణాల వల్ల తనను కలవలేకపోయిన వారు ప్రజా దర్బార్‌లో వచ్చి తమ సమస్యలను విన్నవించుకుంటున్నారన్నారు. ఇప్పటి వరకు ప్రజాదర్బార్‌లో వచ్చిన ఫిర్యాదుల్లో ఒక్కటి కూడా పెండింగ్‌లో లేదని ఆయన అన్నారు. మజ్లిస్ అధినేత ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చొరవతో మోడ్రన్ డ్రైనేజీ పనులకు సుమారు రూ.300 కోట్లు మంజూరయ్యాయని ఆయన అన్నారు. లంగర్‌హౌజ్, గోల్కొండ, టోలిచౌకి, నానల్‌నగర్ డివిజన్‌లలో ఈ పనులు చివరి దశలో ఉన్నాయన్నారు. మరో వైపు టోలిచౌకి గోల్కొండ డివిజన్‌లలోని లోతట్టు ప్రాంతాల వారు సైతం ఎంతో కాలంగా ముంపు సమస్యతో సతమతమవుతున్నారని ఈ వర్షాకాలంలో ఈ సమస్య దాదాపుగా పరిష్కారం అయిందన్నారు.

నాణ్యమైన వైద్య సేవలందించాలి

లంగర్‌హౌజ్: రోగులకు నాణ్యమైన వైద్య సేవలందించిన నాడే ఆస్పత్రి ప్రజల మనన్న చోరగొంటుందని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. మంగళవారం ఆయన లంగర్ హౌజ్ పిల్లర్ నెంబర్:106 వద్ద శ్రీకర ఆస్పత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆస్పత్రి నిర్వహణలో సేవా కోణం కూడా ఉండాలని ఆయన అన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

- ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్
- స్థానిక కార్పొరేటర్‌తో కలిసి యువతకు క్రీడా సామగ్రి పంపిణీ



పిల్లోనిగూడలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

మైలార్‌దేవ్‌పల్లి: నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని భవాని కాలనీలో హైటెన్షన్ లేన్ ఇళ్లమీదుగా వెళుతుండటంతో కొన్నేళ్లుగా ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. లైన్‌ను మార్చడానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మంగళవారం స్థానిక కార్పొరేటర్ అర్చన జయప్రకాష్‌తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నానన్నారు. ప్రజలు తమ కాలనీల్లో సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్య ఎలాంటిదైనా పరిష్కరించే బాధ్యత తీసుకుంటానన్నారు. అనంతరం బుద్వేల్‌లో స్థానిక యువకులకు కార్పొరేటర్‌తో కలిసి క్రీడా సామాగ్రి అందజేశారు. క్రీడల ప్రోత్సాహానికి ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తున్నదన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు టి ప్రేమ్‌గౌడ్ , సరికొండ వెంకటే ష్ , రఘుయాదవ్ ,గుమ్మడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

శంషాబాద్ రూరల్: మండల పరిధిలోని పాల్మాకుల, పిల్లోనిగూడలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మంగళవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. సుమారు రూ.1.25కోట్లతో చేపట్టిన సీసీ రోడ్లు, భూగర్భ మురుగు కాలువ పనులు, కమ్యూనిటీ భవనాలను ప్రారంభించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బుచ్చమ్మ, ఎంపీపీ జయమ్మ, జడ్పీటీసీ తన్వీరాజు, ఎంపీటీసీ సరిత, నాయకులు నర్సింహా, రమేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నేడు మల్కారం, కాచారంలో అభివృద్ధి పనులు

మల్కారం, కాచారం గ్రామంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు బుధవారం ఎమ్మెల్యే హాజరుకానున్నట్లు ఎంపీడీఓ వసంతలక్ష్మి తెలిపారు.

మణికొండ మున్సిపాలిటీలో...

మణికొండ: మున్సిపాలిటీ పరిధిలో బుధవారం రూ. 10.72 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్లు మణికొండ మున్సిపల్ కమిషనర్ కె. ఫల్గుణ్‌కుమార్ తెలిపారు. హనుమాన్ నగర్‌లో కమ్యూనిటీహాల్, ఎస్సీ శ్మశానవాటిక అభివృద్ధి, వైకుంఠధామం, దోభీఘాట్, చిత్రపురి, తిరుమలహిల్స్ పార్క్, స్వామి వివేకానంద పార్కు, నెక్నాంపూర్ చెరువు రెయిలింగ్ వాల్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేపట్టనున్నట్లు తెలిపారు.

గ్రామీణ విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించాలి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డాక్టర్ శ్రీనివాస్

శంషాబాద్: గ్రామీణ పేద విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మోర్ట్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. మోర్ట్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా మంగళవారం ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలలకు చెందిన విద్యార్థులకు యువత సాధికారత, మహిళా సాధికారత అంశాలపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన ఇన్‌ఫాంట్ జీసస్, చైతన్య, గౌతమి కళాశాలల విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. యువ, మహిళా సాధికార సాధనకు మోర్ట్ స్వచ్ఛంద సంస్థ కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి



శ్రీ లక్ష్మీనగర్‌లో పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ నరేందర్‌ముదిరాజ్

మణికొండ: భారీ వర్షాలు కురిసిన సమయంలో గృహాలు, అపార్ట్‌మెంట్‌లలోకి వస్తున్న వరద నీటిని మరో వైపు మళ్లించి ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు మున్సిపాలిటీ పరిధిలో పెద్ద ఎత్తున పనులను చేపడుతున్నామని మణికొండ మున్సిపల్ చైర్మన్ కె. నరేందర్‌ముదిరాజ్ అన్నారు. మంగళవారం ఆయన వైస్ చైర్మన్ కె. నరేందర్‌రెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ బి. కావ్య శ్రీరాములుతో కలిసి హనుమాన్‌నగర్, శ్రీలక్ష్మీ కాలనీల్లో రూ.1.70 కోట్లతో చేపడుతున్న పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హనుమాన్‌నగర్ కాలనీ చివరన సుహా అపార్ట్‌మెంట్‌లోకి వర్షం కురిసిన ప్రతిసారి వరద నీరు పోటెత్తుతుందన్నారు. దీంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. సమస్యను పరిష్కరించేందుకు ఆ ప్రాంతంలో పైప్ లైన్ పనులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కె.లక్ష్మీనారాయణ, వసంతరావు, కోఆప్షన్ సభ్యుడు తాజుద్దీన్, మాజీ సర్పంచ్ యాలాల నరేష్, నాయకులు బి. శ్రీరాములు, బి.ముత్యాలు, ఎ.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ



ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్.

అత్తాపూర్: అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలో మంగళవారం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకం కార్డులను డివిజన్ కార్పొరేటర్ ఎం.సంగీత గౌరీ శంకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో సంక్షేమ, పథకాలు అమలు చేస్తున్నారన్నారు. నిరుపేదలకు ఆరోగ్య సంరక్షణను అందించాలనే ఉద్దేశంతో ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకురాలు సంధ్య, బీజేపీ జిల్లా కార్యదర్శి ఎం.కొమురయ్య, రాచూరి రాజశేఖర్, నల్లింగ్ రమేశ్, సులిగే వెంకటేశ్, బిటుకూరి సిద్దేశ్వర్, కడెం నర్సింగ్ రావు, తుల్జాగారి శ్రీనివాస్, బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలి



ఆందోళన చేస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల దరఖాస్తుదారులు

రాజేంద్రనగర్: అర్హులందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించాలని పలువురు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం రాజేంద్రనగర్ జీహెచ్‌ఎంసీ సర్కిల్ కార్యాలయం ఎదుట డబుల్ బెడ్‌రూమ్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఆందోళనకు దిగారు. తాము దరఖాస్తు చేసుకున్నా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు దక్క లేదని ఎమ్మెల్యే సిఫార్సు చేసిన వారికే కేటాయిస్తున్నారని ఆరోపించారు. జీహెచ్‌ఎంసీ అధికారులు తమకు సంబంధం లేదని చెప్పడంతో రోడ్డుపై బైటాయించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా దాదాపు రెండు కిలో మీటర్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రాజేంద్రనగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకు దిగిన మహిళలను సముదాయించి పక్కకు తప్పించారు. ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యేకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

యువకుడి అదృశ్యం



సయ్యద్ ఆసిఫ్ ఖాన్ (ఫైల్)

అత్తాపూర్: కుటుంబ సభ్యులతో గొడవపడిన ఓ యువకుడు ఇంట్లో నుంచి బయటికి వెళ్లి అదృశ్యమైన సంఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై నాగరాజు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. అత్తాపూర్ నౌ నంబర్ ప్రాంతానికి చెందిన సయ్యద్ ఆసిఫ్ ఖాన్ ఆటో డ్రైవర్‌గా పని చేసేవాడు. మంగళవారం కుటుంబసభ్యులతో గొడవపడిన సయ్యద్ ఆసిఫ్ ఖాన్ ఇంట్లో నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు అతడి కోసం గాలించినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కూచిపూడి నృత్యప్రదర్శన


మాదాపూర్: శిల్పారామంలో నిర్వహిస్తున్న గుజరాత్ మేళా సందర్శకులను ఆకట్టుకుంటుంది. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మంగళవారం కిరణ్మ యూరి కళా నిలయం గురువు దేశరాజు కిరణ్మయి శిష్యబృందం కూచిపూడి నృత్యప్రదర్శన అలరించింది. కళాకారులు తన్మయి, సంహృత, రజని, లిఖిత, సహస్ర, జాహ్నవి, సాత్విక, నిశిత, చరిష్మా ప్రదర్శించారు.

నియామకం

- యువజన కాంగ్రెస్ రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్‌గా కవి రాజు

మియాపూర్ : యువజన కాంగ్రెస్ రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్‌గా మదీనగూడ దీప్తీశ్రీనగర్‌కు చెందిన కవి రాజు నియమితులయ్యారు. ఈ మేరకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివాసేనారెడ్డి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడంతో పాటు పార్టీ విధానాలు, సిద్ధాంతాలు ప్రజల వద్దకు తీసుకువెళ్లడంలో కవిరాజు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి, మీడియా చైర్మన్ శైలేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు.

గణేషుడికి బెల్లం అభిషేకం



రాయదుర్గం: గచ్చిబౌలిలోని శివసాయిక్షేత్రంలో మంగళవారం సంకష్ట చవితిని పురస్కరించుకొని గణేషుడికి బెల్లంతో అభిషేకం చేశారు. అనంతరం భక్తులకు దర్శనం కలిపించారు. కృత్తిక నక్షత్రంను పురస్కరించుకుని సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో ఆలయ మేనేజింగ్ ట్రస్టీ వాసిరెడ్డి పార్వతి, భక్తులు పాల్గొన్నారు.

ప్రొ.సెంథిల్‌కుమార్‌కు జేసీ బోస్ ఫెలోషిప్

రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్‌కు జేసీ బోస్ ఫెలో ఆఫ్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ బోర్డు (2023)ను పొందారు. హెచ్‌సీయూ సీనియర్ ప్రొఫెసర్ సెంథిల్‌కుమార్ ఫిష్ మాలిక్యులర్ ఎండోక్రినాలజీ, రీప్రొడక్టివ్ బయాలజీ పరిశోధనా విభాగంలో అత్యుత్తమ పనితీరుకు గుర్తింపుగా ఫెలోషిప్ లభించింది.

బోరు మోటార్‌ను అందుబాటులోకి తేవాలి



డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సంఘం ప్రతినిధులు

రాజేంద్రనగర్: ప్రేమావతిపేట్ గ్రామ శ్మశాన వాటికలో కరెంటు 3-ఫేజ్ లైన్ లేక జీహెచ్‌ఎంసీ బోరు మోటార్ పని చేయడం లేదని జై భీమ్ జై రామ్ సంఘం ప్రతినిధులు అన్నారు. ఈ మేరకు మంగళవారం సంఘం ప్రతినిధులు రాజేంద్రనగర్ సర్కిల్ ఉప కమిషనర్ రవి కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో శ్మశాన వాటిక అభివృద్ధిలో భాగంగా రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు బోరు వేశారని, బోరు మోటార్‌కు 3-ఫేజ్ కరెంటు లేక నిరుపయోగంగా మారిందన్నారు. అధికారులు చర్యలు తీసుకొని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఉప కమిషనర్ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో గోల్కొండ రాజ్ కుమార్, ఎడ్లకాడి సూర్యం, గోల్కొండ దేవిరాజ్, ఎడ్లకాడి చంద్రశేఖర్, కవ్వగూడెం గౌతమ్, గోల్కొండ నాని, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో బ్లాక్ డే



కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూ నాయకులు, ఆశా వర్కర్లు, కార్మికులు

రాజేంద్రనగర్: సీఐటీయూ ఆలిండియా కమిటీ పిలుపు మేరకు మంగళవారం డైరీఫామ్ చౌరస్తాలో బ్లాక్ డే నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రుద్రకుమార్ మాట్లాడుతూ గత సంవత్సరం ఇదే రోజు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టగా వారి ప్రాణాలను బలిగొన్నారన్నారు. ఈ సంఘటనకు నిరసనగా దేశ వ్యాప్తంగా బ్లాక్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్స్ కనీస వేతనాలు రూ.26 వేలకు పెంచాలని ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని... ప్రమాద బీమా రూ.10 లక్షలు ఇవ్వాలని...వారికి హెల్త్ కార్డులు, ఉద్యోగ భద్రత కల్పించాలని సమ్మెలు చేస్తున్నా... ప్రభుత్వం పట్టించుకోకుండా కాలయాపన చేస్తుందన్నారు. కార్యక్రమానికి మద్దతుగా ఎమ్మార్పీఎస్ రాజేంద్రనగర్ నాయకులు శాంతి కిరణ్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాజేంద్రనగర్ మండల నాయకులు చంద్రశేఖర్, శ్రీను, రాజ్ కుమార్, యాదన్న, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు ఆందోళనలో పాల్గొన్నారు.

పార్టీ విజయానికి కృషి చేయాలి



కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

రాజేంద్రనగర్: బీజేపీ నాయకులు, కార్యకర్తలు పార్టీ విజయానికి సమష్టిగా కృషి చేయాలని పలువురు నేతలు అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ డివిజన్ బూత్ సశక్తి కరణ్ సమావేశాన్ని బుద్వేల్ శ్రీకృష్ణ దేవాలయంలో డివిజన్ అధ్యక్షులు జి.బాబురావు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు కె.రాజేంద్ర ప్రసాద్ కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు. రాబోయే ఎన్నికల్లో బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు ప్రధాన పాత్ర పోషించాలని సూచించారు. రాజేంద్రనగ్ అసెంబ్లీ గెలిచే లిస్టులో ఉన్నదని.. అందరూ కలిసి కట్టుగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కోరని క్రాంతి, జిల్లా కార్యవర్గ సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్, సామ రాహుల్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి పసుపుల సందీప్ ముదిరాజ్, యువ మోర్చా అధ్యక్షులు రాపర్తి రాకేశ్ గౌడ్, సురేందర్, బీసీ మోర్చా అధ్యక్షులు మల్లేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే కాంగ్రెస్ ధ్యేయం



ఖానాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మణికొండ: దేశాభివృద్ధితో పాటు పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి వారిని అభివృద్ధి పథంలోకి తీసుకుని వచ్చిన పార్టీ కాంగ్రెస్ ఒక్కటేనని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. హాథ్‌సే హాథ్ జోడో కార్యక్రమం రెండో రోజు మంగళవారం ఖానాపూర్ గ్రామంలో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ఇటీవల ప్రకటించిన ఆరు పథకాల కర పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలోనే పేదలు బాగుపడ్డారని, మిగతా ప్రభుత్వాల్లో పార్టీల నాయకులు, పెద్దలు మాత్రమే బాగుపడ్డారన్నారు. ఖానాపూర్ గ్రామంలో 650 మంది పేదలకు అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ ఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం కోకాపేటలో ఇందిరమ్మ ఇంటి స్థలాలను కేటాయించగా, అదే స్థలాన్ని పార్టీ కార్యాలయానికి కేటాయించుకున్న ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారందరికీ ఇంటి స్థలాలు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అమరేందర్‌రెడ్డి, విజయ్‌బాబు, మాజీ వైస్ ఎంపీపీ లంకల పాపిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు గండయ్య, యాదగిరి, నాయకులు డి.కిరణ్, శ్రీనివాస్, లక్ష్మణ్, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో సత్తా చాటిన ఉద్యాన కళాశాల విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ప్రొఫెసర్లు

ఏజీవర్సిటీ: శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్(జెఆర్‌ఎఫ్) సీనియర్ రీసెర్చ్ షెలోషిప్‌లో(ఎస్‌ఆర్‌ఎఫ్) పరీక్షల్లో సత్తా చాటారు. పీజీ ప్రవేశాల కోసం నిర్వహించిన అర్హత పరీక్ష (జెఆర్‌ఎఫ్)లో ఆరుగురు విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించగా (ఎస్‌ఆర్‌ఎఫ్)లో 9 మంది ఉత్తమ ర్యాంకులను సాధించారు. ఈ సందర్భంగా వారిని కళాశాల అసోసియేట్ డీన్ చీనా నాయక్ అభినందించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులలో కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలను సాధించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. సీనియర్ ప్రొఫెసర్లతో ప్రతి రోజు ఒక గంట ప్రత్యేక తరగతులు నిర్వహించనునట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుపై శ్రద్ధ పెట్టాలని పోటీ పరీక్షల్లో సత్తా చాటాలని కోరారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

అత్తాపూర్: డివిజన్ పరిధిలో బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు నాయకులు సమష్టిగా కృషి చేయాలని రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం అత్తాపూర్ డివిజన్ మండల ప్రవాస్ యోజన, బూత్ సశక్తికారణ యోజన కార్యక్రమాన్ని స్థానిక బీజేపీ కార్యాలయంలో అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బూత్ సశక్తికరణ అభియాన్ వేగవంతం చేయాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సాల్ సూచించారన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టత, మండల శక్తి కేంద్ర ఇన్‌ఛార్జిలు, పోలింగ్ బూత్ కమిటీ బలోపేతంపై మండల ప్రవాస యోజన వర్క్‌షాప్ నిర్వహించారు. డివిజన్ పరిధిలోని కమిటీలు, శక్తి కేంద్రాల సమాచారాన్ని సేకరించి కేంద్ర, రాష్ట్ర కార్యాలయాలకు అందజేస్తామన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయానికి బూత్ స్థాయి నుంచి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో చేవేళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లా రెడ్డి, కార్యదర్శి కొమురయ్య, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, అసెంబ్లీ విస్తారక్ మహేశ్ ముదిరాజ్, రాచూరి రాజశేఖర్, నల్లింగ్ రమేశ్, కాడెం సుధాకర్, రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు కిరణ్ చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కాకుళారం కృష్ణ, సిద్దేశ్వర్, రావుల జగన్, రాజు పహిల్వాన్, సాయి యాదవ్, మణికంఠ, శంకర్ చౌహాన్, రాజా, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన వినాయక ఉత్సవాలు



సాక్షి, సిటీబ్యూరో: బైరాగిగూడ శివసాయి నగర్ లైన్-3లో వినాయక ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 15 రోజుల పాటు ఘనంగా పూజలు నిర్వహించారు. నిత్యం జరిపే పూజా కార్యక్రమాలతోపాటు గణేశ్ కల్యాణం, సహస్ర దీపారాధన, సామూహిక సత్యనారాయణ వ్రతం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజున లడ్డు వేలం పాట నిర్వహించగా.. ఉమ, కిషోర్ దంపతులు రూ.2.03 లక్షలకు దక్కించుకున్నారు. బాల గణేశ్ లడ్డును చిన్నారి మహిర తరఫున చందన, సృజన్ దంపతులు కైవసం చేసుకున్నారు.